TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 72 ISSUE NO : 72 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, ఆగస్టు 15 2025 Friday,August,15,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి

# గర్వకారణం

- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగిం చారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణ మని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే

మిగతా2లో...

## వర్షాలపై అప్రమత్తంగా

# ఉండండి

- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి




**హైదరాబాద్,ఆగస్ట్14:** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర

# తిరగరాశాం

- కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం



**అమరావతి, ఆగస్టు 14:** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు

మిగతా2లో...




## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

## ఇవిఎంలను తెచ్చిందే

# రాజీవ్ గాంధీ

### మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**హైదరాబాద్,ఆగస్ట్14:** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని

మిగతా2లో...




## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

- భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పంధం

**హైదరాబాద్,ఆగస్ట్14:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, తెలంగాణ పోలీసు

మిగతా2లో...

## ఎన్నికల సంఘానికి

# గట్టి దెబ్బ

- తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఓట్ల తొలగింపుపై తాము ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని వాదించిన భారత ఎన్నికల సంఘానికి(ఈసీ) సుప్రీం బుధవారం గట్టి కౌంట ర్ ఇచ్చింది. బీహార్‌లో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను కారణాలు పేర్కొంటూ ఆగస్టు 19లోగా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈసీని ఆదేశించింది.ప్రతి ఓటరుకు అందుబా టులో ఉండేందుకు వీలుగా ఈ 65 లక్షల పేర్ల జాబితాను ముద్రించాలని కూడా ధర్మాసనం ఈసీని ఆదేశించింది. ఈసీ తప్పిదం వల్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో కోల్పోయిన వారు ఆధార్ కార్డుల కాపీని జతచేసి తమ క్లెయిమ్‌లు సమర్పి ంచవచ్చని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

## మైనస్‌లోకి తెలంగాణ

# ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు




**హైదరాబాద్,ఆగస్ట్14:** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు– దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని

మిగతా2లో...

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

- అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**నాగపూర్,ఆగస్ట్14:** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని

మిగతా2లో...

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు-వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి

**శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి పేజీ తరువాయి)



శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ-ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా యని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించామని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

**● భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు ● సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

**శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పద్దారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదల తో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు.



అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పని చేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి లైన్ క్లబ్ అధ్యక్షులు సత్య, ఆంజనేయులు



**నమస్తేభరత్,,,,14/8/2025/నారాయణపేట జిల్లా,,**మక్తల్ నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు మాట్లాడుతూలి విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దన్నారు. రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను గమనించలన్నారు. వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం చేయవద్దు. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దని, కూలిపోయే స్థితిలోని పాత గోడలు, ఇండ్లలో ఉండవద్దన్నారు. అనుకొని సంఘటనలు జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వండి.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి గురువారం పరిశీలించారు. రానున్న 24 గంటలలో బారి వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లను చేయాలని, పరేడ్ మైదానంలో సాయుధ పోలీసుల కవాతును బాగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. వేడుకలను తిలకించడానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను, అదనపు ఎస్పీ యం డి, రియాజ్ హుల్ హక్, ఆర్. డి. ఓ. రాంచందర్, డిఎస్పి, సిఐ శివ శంకర్,ఆర్ ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ – నారాయణ పేట –కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో రెండు సంవత్సరాలలో ఈ ఎత్తి పోతల పూర్తి చేసి సాగునీరు ఇస్తాం అని చెప్పారని గుర్తు చేశారు.ప్రస్తుతం పనులు నత్తనడకగా సాగుతున్నాయని అని అన్నారు.పనుల వేగం పెంచి ఈ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతులకు సాగునీరు ఇవ్వాలని కోరారు.అదే విధంగా భూములు కోల్పోతున్న రైతులు,అఖిల పక్ష నాయకులు చేస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమాలకు ముగింపు పలకడం కోసం మెరుగైన నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా హరి సార్ వర్ధంతి



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని యంపిపిఎస్ మరిపెడ పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు బానోత్ హరి నాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సమాధి వద్ద పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన నివాళులు అర్పించడం జరిగిందని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరి నాయక్ ఎందరో విద్యార్థులకు విద్యను బోధించి ఎందరినో ప్రయోజకులుగా తీర్చిదిద్దారని అన్నారు.పిఆర్టీయూ సంఘ నిర్మాణంలో కూడా కీలక పాత్ర వహించారు అని అన్నారు.హరి వర్ధంతిని పురస్కరించుకొని హరిస్మృతి వనంలో పిఆర్టీయూ మరిపెడ మండల బాధ్యులతో కలిసి మొక్కలు నాటినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గండి కరుణాకర్,మండల బాధ్యులు యాదగిరి,రవి వారి కుటుంబ సభ్యులు రవి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలి



**నమస్తే భారత్ / కొడంగల్ :**దిందా గ్రామ రైతుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రైతుల పక్షాన నిరసన తెలియజేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు నారాయణపేట జిల్లా స్వేరో అధ్యక్షుడు నడ్డిరాజు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడ్డ ఆర్ ఎస్ పి ని ముట్టుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# షాద్ నగర్ లో తీరంగా ర్యాలీ విజయవంతం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 14:**గురువారం షాద్ నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సూచనలతో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం భాగంగా తిరంగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ స్టేషన్ రోడ్‌లోని ప్రతి దుకాణానికి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమం అసెంబ్లీ తిరంగా యాత్ర ఇన్‌చార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ అధ్యక్షతన, ఫరూక్ నగర్ అధ్యక్షుడు శ్రీ పిట్టల సురేష్ సమక్షంలో జరిగింది.
ర్యాలీ మరియు జెండా పంపిణీలో పాల్గొన్న ప్రముఖ నాయకులు:



రాష్ట్ర యువ మోర్చా నాయకులు ప్యాట అశోక్, వంశీ కృష్ణ,



మఠం ఋషికేష్,బోయ కురుమన్న, శ్రీనివాస చారి, మరియు జంబుల నర్సింహులు,గజ్జల ప్రవీణ్, మంగాదేవి,గుంటి అనిత, బాలరెడ్డి, రంగన్న గౌడ్, కాసోజు శివ, మాల్చాలం రాము, దివిటీ వెంకటయ్య, శివశంకర్ , వికాస్, లింగారం సాయి, గుడాల రమేష్,, మధు ,సురేష్, శివ,లక్ష్మణ్ తదితరులు. పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్

**ధన్వాడ మండలం / నమస్తే భారత్:**జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.ధన్వాడ మండలం కంసానిపల్లి నుండి యమునానిపల్లె పాత పల్లి వాగు లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో



ఆర్.డి.ఓ.రాంచందర్ ఎంపీడీవో,తహసిల్దార్ వివిధ శాఖల



అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య

**నమస్తే భారత్ / మద్దూరు :**కొత్తపల్లి మండలంలోని బూనీడు వాగు, దుప్పటి గట్టు, కొత్తపల్లి వాగు పరిసరాల్లో గురువారం వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా చూడాలన్నారు.సెల్ఫీ ఫోటోలు తీసుకోవ




డానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24/7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**-వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు**
**-ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు**
**-సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు**
**-భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో**
**-రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏ విధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అందరు అధికారులు అందుబాటులో ఉండాలని, హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. రాత్రివేళ పర్యవేక్షించాలని డిఎంహెచ్వో కు ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ఎస్.డి.సి. రాజేందర్ గౌడ్, జడ్.పి. సి.ఈ.ఓ. శైలేష్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**నమస్తే భారత్ (ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14)** కొత్తగూడెం ప్రగతి మైదానంలో రేపు జరగబోయే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ నుండి కార్యక్రమం ముగిసే వరకు జరిగే అన్ని ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమంలో మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.వేదిక బ్యాక్‌డ్రాప్, పోలీసు సాయుధ దళాల మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం వంటి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, డి.ఆర్.డి.ఏ., డ్వామా, వ్యవసాయం, సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, తదితర శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ ఆకర్షణీయంగా ప్రజలను




ఆకట్టుకునేలా ఉండాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయాచిత్ర ప్రదర్శనలు, అధికారులకు మరియు విఐపీలకు గ్యాలరీలు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ వంటి సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని, వర్షం వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య మరియు





సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కు అందజేత



**నమస్తే భారత్ / మద్దూరు:** హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామానికి చెందిన చింతకింది ఆంజనేయులు గౌడ్ భార్య శ్రీలతకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో కొడంగల్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి గురువారం 1,50,000 రూపాయిల ( ఎల్ ఓ సి )చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్లో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రజలకు సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి పేదలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, గురునాథ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనారు.

# షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 14** :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం టీచర్స్ కాలనీలోన ఢిల్లీ వరల్డ్ స్కూల్లో బుధవారం నా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధ, గోపికల వేష ధారణలతో నృత్యాలు చేస్తూ ఎంతో అలరించారు. శ్రీకృష్ణుని పుట్టుక ,కృష్ణ లీలలు, గోపికలతో ఆటలు, కంసుడు సంహారం మొదలైన వాటిని అద్భుతం గా ప్రదర్శించారు. అలాగే శ్రీకృష్ణునిపై భక్తితో విద్యార్థులు ఎన్నో భక్తి గేయాలను పాడుతూ ఎంతో గొప్పగా ఉపన్యాసాలతొ అక్కడున్న వారిని ఆకట్టుకున్నారు. వారి ప్రదర్శనలకు మంత్రముగ్ధులైపోయారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి మాట్లాడుతూ ....శ్రీకృష్ణుని జన్మదినం భద్రపద మాసంలో కృష్ణ పక్ష అష్టమి తిథి న జరుపుకుంటామని, విష్ణువు ఎనిమిదవ అవతారంగా ధర్మరక్షణ, దుష్టశిక్షణ కోసం భూమి పై అవతరించాడని, ఆరోజు భక్తులు ఉపవాసం చేసి రాత్రి 12 గంటలకు శ్రీకృష్ణుని జన్మోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని వివరించారు. విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు అలవర్చేలా ఈ కార్యక్రమాలు తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు





**నమస్తే భారత్ :-నెక్కొండ** :వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపెట గ్రామంలో మా మిత్రుడు నక్కల సుధాకర్ వాళ్ల నాన్న అనారోగ్యం తో చనిపోగా. 2010-11 బ్యాచ్ మిత్రులు అందరు కలిసి సహాయం చేయడం జరిగింది కావున ఇలాంటి సహాయాలు మరెన్నో చేస్తామని మా బ్యాచ్ తరఫున మేము అందరికీ తెలియజేస్తున్నామ. మా బ్యాచ్ సంబంధించిన ఏ ఒక్కరికి ఆపద వచ్చిన మేము ఎల్లవేళలా తోడుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. 6500/- రూపాయలు ఇవ్వడం జరిగింది సుక్క ప్రశాంతి కెజిల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం మంగి శెట్టి మధు చీకటి సతీష్.గొల్లపెల్లి మురళీకృష్ణ గుంటుక మధు అనిల్.మైల వెంకటేష్ లక్కాకుల అశోక్.మైలసుమన్ కత్తుల అనిల్.మాసం కార్తీక్.ముదురుకోళ్ల శివ.కొమ్ము అఖిల్.ఆంగోత్ రమేష్ కొమ్ము బాబు.కోరుకొండ వెంకన్న తరల హరీష్.కోళ్ల ప్రవీణ్ కందుల సతీష్.చెన్న గణేష్ కోరుకొండ విజయ్.మేడి శ్రీకాంత్.సుక్క ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

# యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ కు సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆర్థిక సాయం..!



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా లోని ఉల్లిపల్లె భుక్యా తండా గిరిజన కుటుంబానికి చెందిన యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్, తన 16 వ యేట నుండే పర్వతారోహణలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, జాతీయ స్థాయిలో అనేక రికార్డులు సృష్టిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, అతని కల హిమాలయ శిఖరాన్ని అధిరోహించడం,పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతుడైన పర్వతారోహకుడు యశ్వంత్ నాయక్ ప్రతిభను గుర్తించి, ఆర్థిక పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా, ప్రతిభ, పట్టుదల కలిగిన యువతకు అండగా ఉండాలన్న ఉద్దేశం తో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ శ్రీ రమేష్ సంపంగి పర్వతారోహణ కోసం కావలసిన పరికరాలు, శిక్షణ మరియు ప్రయాణ ఖర్చుల కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని జూబిలీ హిల్స్ సిఐ శ్రీ వెంకటేశ్వర రెడ్డి గారి సమక్షంలో యశ్వంత్ నాయక్కు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ %ఉ% సీఈఓ శ్రీ సురేష్ సంపంగి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజంగ్ డైరెక్టర్ %ఉ% సీఈఓ శ్రీ సురేష్ సంపంగి మాట్లాడుతూ ప్రతిభ, కృషి ఉన్న యువతను వెన్ను తట్టి ప్రోత్సహించడం లో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎల్లప్పుడూ ముందుంటుంది. యశ్వంత్ నాయక్ వంటి ప్రతిభ గల క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాం" అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పర్వతారోహణ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్న యశ్వంత్ నాయక్, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంపంగి గ్రూప్ అఫ్ కంపెనీస్ అందించిన ఈ ఆర్థిక సాయం పట్ల యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్ తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, " సంపంగి గ్రూప్ అందించిన ఈ సహాయం నాకు కొత్త ఉత్సాహం ఇచ్చింది. నా కలను నెరవేర్చుడానికి ప్రాణపదం గా కృషి చేస్తాను, ఈ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు మరింత కష్టపడి దేశానికి గౌరవం తెచ్చే ప్రయత్నం చేస్తాను" అని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమం లో సంపంగి గ్రూప్ అఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ %ఉ% సీఈఓ శ్రీ సురేష్ సంపంగి తో బాటు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీ సంతోష్ మరియు శ్రీ మనోజ్ కుమార్ లు పాల్గొన్నారు.ప్రతిభకు అండగా నిలిచే సంపంగి గ్రూప్, భవిష్యత్తులో కూడా వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించనుంది.

# సింగరేణి పరిరక్షణ కోసం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ మహాధర్నా - మెమోరాండం సమర్పణ!






**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ సింగరేణి రుద్రంపూర్ ఆగస్టు- 14)** బి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్,ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జే.వి.ఆర్. ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ అన్ని మైన్స్, మరియు డిపార్ట్మెంట్ల కార్మికుల తో మహా ధర్నాను విజయవం తంగా నిర్వహించారు.సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం పోరాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు, ఈ మహా ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్న కార్మికులు, జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేస్తూ, తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించారు,అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజుకు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది ముఖ్య డిమాండ్లు 31 జూలై మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలి,UG నుండి అనారోగ్యం తో అన్ఫిట్ అయిన కార్మికులకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలి,హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేర్చాలి. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు అధికారులు పొందిన విధంగా కార్మికులకూ వర్తింపజేయాలి,భూగర్భ గనుల ప్రారంభాన్ని భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వెంటనే చేపట్టాలి,సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశా లను మళ్లీ ప్రారంభించాలి,పాత క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్లు నిర్మించాలి,ప్రస్తుత బదిలీ విధానాన్ని రద్దు చేయా లి,నూతన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలి, ఆసు పత్రుల్లో నాణ్యమైన మందులు, డాక్టర్లు, సిబ్బంది నియమిం చాలి,35 లాభాల వాటా ను వెంటనే ప్రకటించాలి,మారుపేర్ల సమస్య ను పరిష్కరించాలి,డిస్మిస్ అయిన కార్మికుల కు మరో అవకాశం ఇవ్వాలి,విజిలెన్స్ పెండింగ్ కేసులపై లోక్ అదాలత్నిర్వహించాలి ,మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సదుపాయా లు టాయిలెట్లు, రెస్టురూంస్ మొదలైనవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు, ఫిట్ కార్యదర్శిలు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్,టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, డివిఆర్ కార్మికులు, తదితరులు పాల్గొని ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారులి

# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

## మంత్రులు పొంగులేటి, తుమ్మల సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష





**నమస్తే భారత్ (ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14)** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నం దున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ .. జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు, ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లాలో భద్రాచలంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్టిఆర్ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మరియు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు, పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు – మొత్తం 7 బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఓ ఎస్ డి వెంకటరమణ మరియు ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమం

## ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ స్వయంగా చీపురుతో శుభ్రత పనులు చేస్తూ, ప్రజలకు పరిశుభ్రతే ప్రగతి.అనే సందేశాన్ని అందించారు.డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సేవ, గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ముందుకు రావాలి. పరిశు భ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరి సంయుక్త కర్తవ్యం.అన్నారు.అలాగే ఆయన.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి గ్రామంలో చెట్ల నాటకం, పచ్చదనం పెంపు కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నాం. రాబోయే తరాల కోసం స్వచ్ఛమైన గాలి, తాగునీటి వనరులు, ప్రకృతి సంపదలను కాపాడటం మనందరి ధర్మం అని పిలుపునిచ్చారు.

# డార్క్ సర్కిల్స్‌తో ఇబ్బందులు పడుతున్నారా..? అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

డార్క్ సర్కిల్స్ సమస్య అనేది ప్రస్తుతం చాలా మందికి కామన్ అయిపోయింది. ఇవి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. జన్యు పరమైన సమస్యలు ఉండడం, వయస్సు మీద పడుతుం డడం, నిద్రలేమి, నీళ్లను తగినంతగా తాగకపోవడం, కళ్లపై ఒత్తిడి అధికంగా పడడం, అలర్జీలు, సూర్య కాంతిలో ఎక్కువ సేపు గడపడం, ఇతర జీవనశైలి సంబంధ విషయాలు డార్క్ సర్కిల్స్ వచ్చేందుకు కారణం అవుతాయి. డార్క్ సర్కిల్స్ వస్తే ఒక పట్టాన తగ్గవు. దీంతో వాటిని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడుతుంటారు. కేవలం స్త్రీలకే కాకుండా పురుషులకు కూడా ఈ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్సలు చేయించుకోవాల్సిన పనిలేదు. మన ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఐస్ క్యూబ్స్.. డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో ఐస్ క్యూబ్స్ ఎంతగానో పని చేస్తాయి. కళ్ల కింద రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో ఆ భాగంలో రక్త సరఫరా మెరుగు పడి కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. ఇందుకు గాను ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి వాటితో కళ్ల కింద 10 నుంచి 15 నిమిషాల పాటు సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ త్వరగా మాయమవుతాయి. ముఖం అందంగా మారి కాంతివంతంగా కూడా కనిపిస్తుంది. చాలా మందికి నిద్ర లేకపోవడం వల్ల కూడా డార్క్ సర్కిల్స్ వస్తుంటాయి. కనుక రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోతే చాలా వరకు డార్క్ సర్కిల్స్ వాటంతట అవే తగ్గిపోతాయి. నిద్ర వల్ల కళ్ల కింద ఉండే చర్మం మరమ్మత్తులకు గురవుతుంది. కొత్త కణాలు ఏర్పడుతాయి. దీంతో డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. కనుక కచ్చితంగా తగినన్ని గంటలపాటు నిద్రించాలి. కీరదోస..కీరదోస ముక్కలు కూడా ఈ సమస్య నుంచి మనల్ని బయట పడేస్తాయి. ఇందుకు గాను కీరదోసను అడ్డంగా చక్రాల్లా 2 ముక్కలు కట్ చేసి వాటిని ఒక్కో కంటిపై ఉంచాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు రోజూ ఇలా చేస్తుంటే కళ్ల కింద ఉండే వాపు తగ్గిపోతుంది. డార్క్ సర్కిల్స్ పూర్తిగా తొలగిపోతాయి. కీరదోసలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సిలికా చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుకనే డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. అలాగే టీ బ్యాగ్స్ ను కూడా ఉపయోగించవచ్చు. కాఫీ, టీ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను ఉపయోగించిన తరువాత వాటిని ఫ్రిజ్‌లో 20 నుంచి 30 నిమిషాల పాటు ఉంచి చల్లార్చాలి. అనంతరం వాటిని కళ్లపై 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల అందులో ఉండే కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్లు డార్క్ సర్కిల్స్‌ను తొలగిస్తాయి. రోజూ ఇలా చేస్తుంటే తప్పక ఫలితం ఉంటుంది. బాదంనూనె..బాదంనూనెలో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది చర్మానికి కాంతిని ఇస్తుంది. రాత్రి పూట నిద్రించే ముందు కళ్ల కింద కొదిగా బాదం నూనె రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయా లి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ పూర్తిగా తొలగిపోతాయి.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే తెలంగాణలో ఆర్థిక సంక్షోభం: కేటీఆర్

**హైదరాబాద్:** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు దేశా నికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు ం2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా ం1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో డిఫ్లేషన్ (ద్రవ్యోల్బణం తగ్గుదల) మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు.ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ



పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హెూప్‌లెస్ గవర్నమెంట్, హెూప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు.ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.

# బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి వివాదం ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

**హైదరాబాద్:** బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై (గురువారం) హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.




# పోలీసుల విద్యార్హతపై డీజీపీ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 14:** దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.పోలీస్ శాఖలో ఉద్యోగుల విద్యార్హతపై తెలంగాణ డీజీపీ జితేందర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఆయన ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు.అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు.ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామ న్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు.అలాంటి వారికి మా యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తా మని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.




# మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్ ఈ నగరాల్లో మద్యం షాపుల బంద్

**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. హైదరాబాద్ మహా నగరం స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందకు మద్యం అమ్మకాలు నిలిచిపోనున్నాయి. వైన్ షాపులు ఆగస్టు 15వ తేదీన మూతపడున్నాయి. బార్స్, పబ్స్, మందు సప్లై చేసే రెస్టారెంట్లు మూతపడున్నాయి. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు లాంటి నగరాలు కూడా డ్రై డే పాటించనున్నాయి.మాంసం దుకాణాలు బంద్హైదరాబాద్ నగరంలో ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు బంద్ ఉండనున్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారిక ప్రకటన చేశారు. ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు బంద్ అవ్వనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం కావటంతో మాంసం షాపులు బంద్‌లో ఉంటాయి. మరుసటి రోజు.. అంటే ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణాష్టమి కావటంతో మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది.




# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచర్ల అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.సమావేశంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ మోసిన్ ఖురేషి, వైస్ చైర్మన్ మహ్మద్ సర్దార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ కుమార్, నాయకులు భిక్షపతి, నర్సింగ్‌రావు, మహ్మద్ ఖాజా పాషా పాల్గొన్నారు.పోటీ చేయాలనే ఆలోచన లేదు..- సీఏ వేణుగోపాలస్వామిపంజాగుట్ట: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పది వేల మెజార్టీతో గెలిపిస్తామని, తనకు పోటీ చేయాలనే ఆలోచన లేదని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఏ వేణుగోపాలస్వామి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస, బీజేపీ మధ్య పోటీఉంటుందని పేర్కొన్నారు.



# హైదరాబాద్‌లో స్వాతంత్ర్యానికి ముందు నుంచి ఉన్న ఫేమస్ ఫుడ్ స్పాట్స్

**హైదరాబాద్ :** సిటీలో గల్లీకో ఫేమస్ ఫుడ్ స్పాట్ ఉండొచ్చు. కానీ, నిజాం కాలం నుంచి ఆహార ప్రియులకు చేరువైన హెూటల్స్, కెఫేలను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. దశాబ్దాలు గడుస్తున్నా వాటి బ్రాండ్ విలువ పెరుగుతూ పోతుందే తప్ప తగ్గడం లేదంటే కచ్చితంగా ఆశ్చర్యపోక మానరు. 1947 కి ముందు ప్రారంభమై.. ఇప్పటికీ అదే అభిరుచితో భాగ్యనగర వాసులకు సేవలందిస్తున్న రుచి రెస్టారెంట్లు, కేఫ్‌లు, బేకరీలు సజీవ మైలురాళ్ళు. వాటిలోకి అడుగుపెడితే చరిత్రను స్వయంగా అనుభూతి చెందినట్లే అనిపిస్తుంది. భారత్79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న ఈ తరుణంలో.. హైదరాబాదీలు సగర్వంగా చెప్పుకునేలా తమ రుచులతో అలరిస్తున్న ఫేమస్ ఫుట్ స్పాట్స్ విశేషాలు మీకోసం..1. హమీదీ కన్ఫెక్షనర్స్1913లో టర్కిష్ వలసదారుడు ముహమ్మద్ హుస్సేన్ స్థాపించిన హమీదీ కన్ఫెక్షనర్స్ ప్రస్థానం.. మొదట ఓ సాధారణ వీధి బండి నుంచి మొదలైంది. ఇప్పుడు ప్రసిద్ధి చెందిన జౌజీ హల్వాను స్పెషల్ గా విక్రయించేవారు. ఈ రుచికి ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఎంతలా అంటే.. కొన్నాళ్లలోనే ఈ బండి రుచులు చివరి నిజాం వంటశాల వరకూ పాకాయి. ఆ తర్వాత జౌజీ హల్వా నిజాంకి ఇష్టమైన డెజర్ట్‌గా మారింది. ప్రత్యేక సందర్భాలలో దీన్ని ఆర్డర్ చేయించుకుని తినేవాడు. తర్వాత ఈ స్వీట్ షాపుకు ఆనాటి నిజాం తన స్నేహితుడు, టర్కిష్ రాజు సుల్తాన్ హమీద్ పేరును పెట్టాడు. శతాబ్దం తర్వాత కూడా హమీది ఇప్పటికీ ఈ సిగ్నేచర్ డిలైట్‌ను బాదం హల్వా, ఫిర్ని ఇతర సాంప్రదాయ స్వీట్‌లతో పాటు అందిస్తోంది. వంటకాల రుచీ మారలేదు.2. గ్రాండ్ హెూటల్1935లో ఆబిడ్స్‌లో 12 మంది ఇరానియన్ వలసదారులు గ్రాండ్ హెూటల్ హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజలకు హైదరాబాదీ బిర్యానీని అందించిన మొట్టమొదటి హెూటల్ ఇదే. సాధారణ ప్రజలకు ప్యాలెస్ స్థాయి రుచులను పరిచయం చేశారు. ప్రస్తుతం జలీల్ ఫరోఖ్ రూజ్ అదే కమ్మటి బిర్యానీని అందిస్తున్నారు. చికెన్/మటన్ బిర్యానీ, వీకెండ్స్ లో మటన్ నిహారీ, స్ట్రాంగ్ ఇరానీ చాయ్, బన్ మస్కా వంటకాలు ఈ హెూటల్ ప్రత్యేక రుచులు. దశాబ్దాలుగా స్థానికులకు, హైదరాబాదీ రుచులను కోరుకునే వారికి ఇది ఒక బెస్ట్ డెస్టినేషన్ గా అలలారుతోంది.3. గార్డెన్ కేఫ్, సికింద్రాబాద్‌రెండవ ప్రపంచ యుద్ధం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో.. అంటే1941లో గార్డెన్ కేఫ్ ప్రారంభమైంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యార్థులు, సైనికులు, స్థానికులకు ఇష్టమైన ప్రదేశంగా మారింది. ప్రఖ్యాత కళాకారుడు హుస్సేన్ తరచుగా ఇక్కడకు వచ్చేవాడు. చిత్రాలను గీస్తూ ఉండేవాడు. అయితే, మెట్రో లైన్ నిర్మాణ సమయంలో ఈ కేఫ్ తన స్థలాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఒక చిన్న బేకరీ తరహాలో కొనసాగుతోంది అయినప్పటికీ, క్రేజ్ తగ్గడంలేదు.4. సుభాన్ బేకరీసుభాన్ బేకరీ 1948లో అధికారికంగా మొదలైంది. కానీ, స్వాతంత్ర్యానికి పూర్వం ఇది నాంపల్లిలోని ఓ చిన్న ఇంటి నుంచి మొదలైంది. ఇప్పుడు ఈ బేకరీకి నగరం అంతటా ఎన్నో ఫ్రాంచైజీలు నడుపుతూ హైదరాబాద్ లో ప్రధాన వ్యాపార సంస్థగా ఎదిగింది. ఉస్మానియా బిస్కెట్లు, ప్లం కేకులు, బ్రెడ్లకు ప్రసిద్ధి చెందిన ఈ బేకరీ నుంచే..1950లలో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అల్పాహారం కోసం బ్రెడ్‌ను తెప్పించుకునేవారు. ప్రతి ఉత్పత్తిని ఇప్పటికీ ఎంతో జాగ్రత్తగా తయారు చేస్తూ ముందు తరాల నుంచి ఒకే రుచిని ప్రజలకు అందిస్తున్నారు.




# అన్ని రాష్ట్రాలకూ హైడ్రా అవసరం

**- 3 నెలల్లో బతుకమ్మకుంట చెరువు నిర్మాణం అపూర్వం: ఢిల్లీ మునిసిపల్ అధికారుల బృందం**

**హైదరాబాద్:** హైడ్రా వంటి సంస్థ ప్రతి రాష్ట్రంలో ఉండాలని ఢిల్లీ మునిసిపల్ అధికారుల బృందం అభిప్రాయపడింది. హైడ్రా ఉంటేనే చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని పేర్కొంది. అంబర్‌పేటలో హైడ్రా పునర్నిర్మించిన బతుకమ్మకుంట చెరువును ఆ బృందం బుధవారం సందర్శించింది. చెరువు చుట్టూ తిరిగి నిర్మాణాలను పరిశీలించింది.ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రదేశాన్ని మూడు నెలల్లో చెరువులా తయారుచేయడం హైడ్రా గొప్పతనమని పేర్కొంది. ఢిల్లీ బృందానికి నేతృత్వం వహించిన డాక్టర్ ఆశిష్ మాట్లాడుతూ బతుకమ్మకుంట చెరువు అభివృద్ధిపై జాతీయస్థాయిలో చర్చ సాగుతోందన్నారు. కబ్జాల చెర నుంచి చెరువులకు విముక్తి కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు.వేసవిలో రెండు మీటర్ల లోతు తవ్వగానే చెరువులో నీరు ఉబికి వచ్చిన వీడియోలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. ఢిల్లీలో కూడా చాలా చెరువులు కబ్జాకు గురయ్యాయని, హైడ్రా వంటి సంస్థతో వాటిని ఆక్రమణల చెర నుంచి విడిపించి, పునర్నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. బతుకమ్మకుంట చెరువు ఇన్‌లెట్, ఔట్‌లెట్‌ల ఏర్పాటు, వాటి పనితీరును హైడ్రా అధికారులను అడిగి తెలుసుకున్నామని చెప్పారు.

HYDRAA

# బస్సులో మహిళతో పరిచయం పెంచుకుని ఆమెను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి.

**నర్సాపూర్, ఆగస్ట్ 14 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో 38 ఏండ్ల మహిళపై దాడి చేసి తులం బరువు కలిగిన రెండు బంగారు చెవి రింగులు దోపిడి చేసిన సంగతి తెలిసిందే. సంచలనం సృష్టించిన ఈ దోపిడి కేసుకు సంబంధించిన వివరాలను మెదక్ ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ మహేందర్‌తో కలిసి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు.ఎస్పీ డీవీ శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం మదుల్వాయి గ్రామానికి చెందిన గజ్జల భిక్షపతి (27) అనే వ్యక్తి మెదక్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కి నర్సాపూర్ వైపు వస్తుండగా బస్సులో బాధితురాలితో పరిచయం పెంచుకున్నాడు. మద్యం, చేపలు, డబ్బు ఇస్తానని ప్రలోభపెట్టి నర్సాపూర్‌లో ఆమెతో కలిసి బస్సు దిగి మద్యం కొనుగోలు చేశాడు. అనంతరం ఆమెను సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ మద్యం సేవించారు. అనంతరం మద్యం మత్తులోకి జారుకున్న సదరు మహిళపై దాడి చేసి బంగారు రింగులు లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. విచారణలో భాగంగా నర్సాపూర్‌లోని వైన్స్ షాపులో కీలకమైన సీసీటీవీ ఆధారాలను, నిందుతుడు వేసుకున్న బట్టలు, ఆనవాళ్లకు సంబంధించి కీలకమైన సమాచారాన్ని విచారణ బృందం స్వీకరించారు. గురువారం ఉదయం నిందితుడికి సంబంధించిన నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.జైలు నుండి విడుదలైన రెండు రోజులకే దోపిడీ.నిందుతుడు భిక్షపతి గతంలో పలు నేరాల్లో అరెస్ట్ కావడం జరిగిందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు వెల్లడించారు. మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని రెండో భార్యతో గుమ్మడిదలలో నివసిస్తున్నాడు. మద్యం, జూదం వంటి వ్యసనాలకు బానిస కావడమే కాక విలాసవంతమైన జీవనశైలికి కూడా అలవాటు పడిన భిక్షపతి ఖర్చుల నిమిత్తం ఆస్తి నేరాలకు పాల్పడ్డాడునిందితుడు భిక్షపతి 2015లో మెదక్ టౌన్ పీఎస్ పరిధిలో దొంగతనం కేసులో మొదటి సారిగా అరెస్ట్ అయ్యాడు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పది ఆస్తి నేరాలు, అలాగే ఒక పోక్సో కేసులో కూడా నిందుతుడిగా ఉన్నాడు. ఇటీవల గుమ్మడిదల పీఎస్ పరిధిలో చేసిన నేరాల్లో అరెస్టై ఈ నెల 11వ తేదీన కంది జైలు నుండి విడుదలయ్యాడు. బుధవారం భిక్షపతి తన పాత కేసుల విషయంలో న్యాయవాదిని కలిసేందుకు మెదక్ వెళ్లి తిరుగు ప్రయాణంలో బస్సులో బాధితురాలితో పరిచయం పెంచుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.జైలు నుండి విడుదలైన రెండు రోజులకే నిందితుడు మరో దోపిడి చేయడం గమనార్హం. 24 గంటల వ్యవధిలోనే దోపిడి కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి దొంగ సొత్తును రికవరీ చేసిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం, కానిస్టేబుల్ శ్రీకాంత్ బృందాన్ని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్ అభినందించి రివార్డులు అందజేశారు.




# వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతిని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, ఆగస్ట్ 14 :** స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి వేడుకలు రేపు నర్సాపూర్ మున్సిపాలిటీలోని కంజర్ల ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ప్రతి ఏటా లక్ష్మారెడ్డి స్మారకార్థం నిర్వహించే రక్త దాన శిబిరాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.తన భర్త లక్మారెడ్డి వర్ధంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కోరారు.



మల్కాజిగిరి
Volume : 1
Issue No : 72
Friday,august,15,2025
శుక్రవారం,
ఆగస్టు 15, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : పవన్ కళ్యాణ్



**అమరావతి**: స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు.దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రక్షణ , అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారత దేశం చేరు తున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దామని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృఢ నాయ కత్వంలో రక్షణపరంగానే కాకుండా ఆర్థికంగా పటిష్ట స్థితిలో ఉంటూ.. అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యతని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు.

# పులివెందులలో న్యాయం, ధర్మం గెలిచింది: మారెడ్డి లతారెడ్డి

కడప, ఆగస్టు14 : పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయం సాధించారు. 6,050 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ సందర్భంగా లతారెడ్డి మీడియాతో మాట్లాడారు. పులివెందులలో న్యాయం, ధర్మం గెలిచిందని ఉద్ఘాటించారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్నినిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కూడా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయం: హోంమంత్రి అనితజగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పే చెబుతోందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా రాలేదని పేర్కొన్నారు. పోలీసులను వైసీపీ నేతలు తప్పుబట్టడం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో పులివెందులలో ధైర్యంగా ఓట్లు వేసే పరిస్థితులు లేవని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేశారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయమని ఉద్ఘాటించారు. జగన్ మోహన్ రెడ్డికి పులివెందుల



ఓటమి ఓ చెంప దెబ్బ అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వయసును కూడా గౌరవించకుండా జగన్ నోటి దురుసుతనంగా వ్యవహరించడం వైసీపీ సంస్కృతికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. పులివెందుల ప్రజలు ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని, విలువను పెంచారని చెప్పుకొచ్చారు. తనకు పోలీసులు రక్షణ పెంచమని ఓ వైపు కోరుతూనే.. మరోవైపు పోలీసులపై నమ్మకం లేదని ధూషించటం జగన్ దిగజారుడు తనానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్త చేశారు.పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి సవితపులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని మంత్రి సవిత తెలిపారు. అభివృద్ధి కోసమే ప్రజలు ఈ తరహా తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పులివెందుల కోటను బద్దలు కొడతామని మంత్రి సవిత హెచ్చరించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డిప్రజాస్వామ్యబద్ధంగా పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు జరిగాయని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకంతో ప్రజలు విజయం కట్టబెట్టారని ఉద్ఘాటించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీదే విజయమని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వ్యక్తం చేశారు.

# వైసీపీలో తీవ్ర విషాదం కీలక నేత కన్నుమూత

**కోనసీమ జిల్లా, ఆగస్టు14:**



రామచంద్రపురం జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు (59) ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన స్వగ్రామం రామచంద్రపురం మండలం తోటపేట గ్రామం. 2021లో జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ తరుపున మేర్నీడి వెంకటేశ్వరరావు విజయం సాధించారు. మేర్నీడి వెంకటేశ్వరరావు మృతితో తోటపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మేర్నీడి వెంకటేశ్వం ర్రావు మృతి పట్ల వైసీపీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. వైసీపీకి మేర్నీడి వెంకటేశ్వరరావు అందించిన సేవలను ఆ పార్టీ నేతలు కొనియాడుతున్నారు. ఆయన భౌతికంగా లేరు కానీ సేవలు చిరస్మరణీయమని నేతలు పేర్కొన్నారు. మేర్నీడి వెంకటేశ్వరరావు ఆకస్మికంగా మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నామని వైసీపీ నేతలు చెప్పుకొచ్చారు.


# పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై టీడీపీ నేతల హర్షం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యం గెలిచింది.. లోకేశ్ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. నారా భువనేశ్వరి హర్షం.పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశం చేశారు.డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు..పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడైతే ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనగలిగే వాతావరణం




వచ్చిందో.. అప్పుడే చాలా పెద్ద విజయం వస్తుందని అంచనా వేశామన్నారు. వైసీపీకి డిపాజిట్ కూడా రాకుండా పులివెందుల్లో కూటమి విజయం సాధించిందని చెప్పుకొచ్చారు. ఈ ఎన్నిక తర్వాత కూడా వైసీపీ నేతలు.. మళ్లీ వస్తున్నాం.. వచ్చిన తర్వాత తోలు తీస్తాం.. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తామని మాట్లాడటం సమంజసం కాదని కౌంటర్ ఇచ్చారు. కాకులు దూరని కారడవి.. చీమలు దూరని చిట్టడవి పులివెందుల అని మాట్లాడుతుంటారు. అటువంటి చోట బీటెక్ రవి ఉదయించాడని రఘురామ చెప్పుకొచ్చారు.మంత్రి అనగాని సత్యప్రసాద్...ఒకే.. ఒక ఉపఎన్నిక పులివెందలు కోటను బద్ధలు కొట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల, ఒంటిమిట్ట విజయాలపై ఆయన మాట్లాడారు. ఈ ఎన్నిక దశాబ్దాలుగా ఉన్న బానిస సంకెళ్లను తెంచేసిందని తెలిపారు. పులివెందుల గడ్డపై పసుపు జెండా ఎగిరిందని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఇలాకాలో వైసీపీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారంటే.. ప్రజలు జగన్‌పై ఎంత కసిగా ఉన్నారో అర్థమవుతోందని చురకలు పెట్టారు. ఇది వైసీపీ ఓటమి కాదు.. జగన్ అహంకారానికి చెంపదెబ్బ అని ఘాటుగా విమర్శించారు. అవినీతి, అణచివేత, అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు ఈ విజయమని స్పష్టం చేశారు. మీ అరాచక నాయకత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పారు.. బైబై జగన్.. అని ఆయన ఎద్దేవా చేశారు.మంత్రి నారాయణ.పులివెందులలో అభివృద్ధి, సంక్షేమం గెలిచిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల విజయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి, ప్రణాళిక ప్రకారం అడ్డుకోవాలని చూశారని ఆరోపించారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఫలితాలతో జగన్ కు కనువిప్పు కలగాలని హితవు పలికారు. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని నారాయణ విమర్శించారు.మంత్రి డోలా.పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడారు. పులివెందుల ఫలితాలు ముందే తెలిసే జగన్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తించాడని విమర్శి ంచారు. సొంత ఊరిలో ప్రజలు డిపాజిట్లు లేకుండా ఓడిం చారంటే జగన్ ఎంత అరాచకవాదో అర్థమవుతోందని తెలిపారు. ఓడిపోయినా.. ప్రజల గొంతులు కోస్తామంటూ కార్యకర్తల్ని రెచ్చిగొడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రవర్తనే అతన్ని పతనం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికతో పులివెందులలో వైసీపీ కూసాలు కదిలాయని అన్నారు. 4 దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లూ.. అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో గెలుస్తోందని, ఇక నుంచి పులివెందులలో రౌడీ రాజకీయాలు చెల్లవని వార్నింగ్ ఇచ్చారు.

# భారీ వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటి విడుదల



**అమరావతి :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకుఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న నీటితో శ్రీశైలంలోకి 1,87,542 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 2,87,6840 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,336 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. 6 స్పిల్‌వే గేట్ల ద్వారా 1,62,942 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 882.10 అడుగులకు నీరు వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 199.27 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

# జగన్ తన బుద్ధి మార్చుకోవాలి పల్లా శ్రీనివాస్ రావు ఫైర్

**అమరావతి, ఆగస్టు14 :** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు స్పదించారు. పులివెందుల ప్రజలకు ఒక రోజు ముందుగానే స్వాతంత్ర్యం వచ్చిందని ఉద్ఘాటించారు. ఏబీఎన్‌తో పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటర్లు బ్యాలెట్ బాక్స్‌ల్లో వేశారని వెల్లడించారు. జగన్ ఇప్పటికైనా రాజకీయ నాయకుడిగా ఎలా ఉండాలో తెలుసుకోవాలని హితవు పలికారు. నరకానికి ఎవరు వెళ్తారో జగన్‌కే తెలుస్తోందని విమర్శించారు. కల్తీ మందు అమ్మి ప్రజల ప్రాణాలను బలిగొన్న జగన్ నరకానికి వెళ్తారని ఆక్షేపించారు. ఇప్పటికైనా జగన్ తన బుద్ధి మార్చుకోవాలని పల్లా శ్రీనివాస్ రావు హితవు పలికారు.జగన్ వైసీపీ జెండా పీకేయడం ఖాయం: మంత్రి అచ్చెన్నాయుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో 6,735 ఓట్లు సాధించిన టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి



మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధే తెలుగుదేశం పార్టీని గెలిపించిందని ఉద్ఘాటించారు. పులివెందుల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధత కలిగిన టీడీపీపై విశ్వాసం ఉంచారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పేదల సంక్షేమ పథకాలు,పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగావకాశాలు టీడీపీని గెలిపించాయని చెప్పుకొచ్చారు. పులివెందుల ప్రజలు జగన్‌పై వ్యతిరేకతతో ఉన్నారని.. అందుకే వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారని అన్నారు. జగన్ అడ్డాలో టీడీపీ అందరి అంచనాలకు మించిన ఆధిక్యతతో ఘన విజయాన్ని సాధించిందని ఉద్ఘాటించారు. జగన్ వైసీపీ జెండా పీకేయడం ఖాయమని విమర్శించారు. జగన్ అరాచక, నిరంకుశ, అవినీతి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఓటు హక్కుతో జగన్ చెంప చెల్లుమనిపించారు: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పులివెందుల టీడీపీ గెలుపుపై విజయనగరం ఎంపీ కలిశెట్టి జగన్‌కు జ్ఞానోదయమని హితవు పలికారు. జగన్ రెడ్డి నోటి దురుసుతనం తగ్గించుకొని తనని తాను సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం గెలిచిందనే సంతోషంలో పులివెందుల ప్రజానీకం సంబరాలు జరుపుకుంటున్నారని ఉద్ఘాటించారు. పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కుతో జగన్ మోహన్ రెడ్డి చెంప చెల్లుమనిపించారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు.

# తల్లీబిడ్డపై చిరుత దాడి

## గాయపడ్డ చిన్నారికి ఆసుపత్రిలో చికిత్స



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చిరుత దాడులు కలవరం సృష్టిస్తున్నాయి. తిరుమల ఘాట్‌రో డ్డులో చిరుతల సంచారం కలకలం రేపుతుండగా నంద్యాల జిల్లా శ్రీశైలం 0 సమీపంలో బుధవారం రాత్రి తల్లీ బిడ్డలపై దాడి చేసి గాయపరిచింది. శ్రీశైలానికి 12 కి.మీ దూరంలోని చెంచుగూడెం చిన్నారుట్లలో తల్లి అంజ మ్మ తన బిడ్డతో కలిసి నిద్రపోయింది. రాత్రి చిరుత ఒక్కసారిగా ఇద్దరిపై దాడి చేసి చిన్నారిని ఎత్తుకెళ్లింది. తండ్రి అంజయ్య కేకలు వేయడంతో చిరుత చిన్నారిని వదిలివెళ్లింది. గాయపడ్డ చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.సమాచారం అందుకున్న అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిరుత అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే సంచలన కామెంట్స్ నా నిశ్శబ్దం విప్లవం అవుతుంది

**అనంతపురం:** ఎవరికైనా సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం తనకు ఉన్నాయని, తాటాకు చప్పుళ్లకు భయపడనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిఅన్నారు. సాయినగర్‌లోని ఆసుపత్రి సమస్యపై సమగ్ర వివరాలు సేకరిస్తున్నానని, ఆ వివరాలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలుస్తానని స్పష్టం చేశారు. అందరి లెక్కలు తేలుస్తానని, వడ్డీతో సహా తిరిగి ఇస్తానని హెచ్చరించారు. రాంనగర్‌లోని తన నివాసంలో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జగన్ పత్రికకు, కొందరు



పాత్రికేయులకు అనంతపురంలో వైకుంఠం తప్ప ఎవరూ కనిపించడం లేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కాదని, సామాన్య కార్యకర్తనని అన్నారు.తనకు మరొకరితో పోటీ అని జగన్ పత్రికలో రాశారని, తనకు ఎవరితోనూ పోటీ లేదని, తనతో తనకే పోటీ అని అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా 72 ఎకరాల్లో శిల్పారామం, పార్కుల్లో జిమ్స్, కమ్యూనిటీ హాల్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెరువుకట్టపై రోడ్డు, పార్కు ఏర్పాటు చేశానని, అయినా తన హయాంలో అభివృద్ధి కుంటుపడిందని రాయడం ఏమిటని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సూర్యానగర్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, హౌసింగ్ బోర్డు రోడ్లు వేయించామని అన్నారు.


# రాగల 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

**విశాఖపట్నం, ఆగస్ట్ 14:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి జగన్నాధ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశముందన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర - ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం,



కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు.ప్రకాశం బ్యారేజీ వద్ద పరిస్థితి.విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఫ్లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్ళడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.శ్రీశైలం జలాశయం వద్ద పరిస్థితినంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశయానికి వరద నీరు క్రమంగా తగ్గుతుంది. జలాశయం 5 రేడియల్ క్రస్ట్ గేట్ 10 అడుగులు మేర ఎత్తివేశారు. నదిలో ఇన్ ఫ్లో: 77,965 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో: 1,99,122 క్యూసెక్కులుగా ఉంది. జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉంది. ఇక పూర్తి స్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు. ప్రస్తుతం: 198.8120 టీఎంసీలుగా ఉంది. మరోవైపు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

# 2030 కామన్వెల్త్‌కు భారత్ బిడ్ రేసులో అహ్మదాబాద్, భువనేశ్వర్



### ఐవోఏ ఎస్‌జీఎమ్‌లో ఆమోదం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్(2030) ఆతిథ్య రేసులో భారత్ నిలిచింది. ఇప్పటి వరకు పోటీలో ఉన్న కెనడా తప్పుకోవడంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు భారత ఒలింపిక్ సమాఖ్య(ఐవోఏ) వేగంగా పావులు కదిపింది. అనుకున్నదే తడవుగా జరిగిన ఐవోఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశం(ఎస్‌జీఎమ్)లో 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు బిడ్డింగ్ వేసేందుకు ఆమోదముద్ర వేసింది. దిగ్గజ అథ్లెట్ పిటీ ఉష అధ్యక్షతన జరిగిన ఐవోఏ ఎస్‌జీఎమ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2010 తర్వాత తిరిగి కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమివ్వాలన్న పట్టుదలతో ఉన్న భారత్ ఆ దిశగా మరో కీలక అడుగు వేసింది. దీనికి తోడు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఉన్న భారత్ కామన్వెల్త్ గేమ్స్‌ను అందుకు సన్నాహకంగా భావిస్తున్నది.అహ్మదాబాద్ ఆతిథ్య నగరంగా గేమ్స్ నిర్వహించేందుకు ఇప్పటికే ఐవోఏ తమ సూత్రప్రాయ అంగీకారాన్ని తెలిపింది. అయితే ఈనెల 31లోగా భారత్ తుది బిడ్ సమర్పించాల్సి ఉంటుంది. 2030 కామన్వెల్త్ గేమ్స్ కోసం అహ్మదాబాద్‌తో పాటు భువనేశ్వర్, ఢిల్లీ పోటీపడుతున్నాయి. అర్ధగంటలోనే ముగిసిన ఎస్‌జీమ్ తర్వాత ఐవోఏ చీఫ్ పిటీ ఉష మీడియాతో మాట్లాడుతూ 'కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్యంపై ఎస్‌జీఎమ్‌లో అందరం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది. సన్నాహకాలు ముందుకు సాగుతాయి. ఆతిథ్య నగరం రేసులో అహ్మదాబాద్ మాత్రమే కాదు.. భువనేశ్వర్, ఢిల్లీలోనూ మెరుగైన వసతులు ఉన్నాయి.ఏ వేదికలో గేమ్స్ జరుగుతాయనేది త్వరలో ప్రకటిస్తాం. 2010లో కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించిన అనుభవం భారత్‌కు ఉంది. ఒకవేళ 2030 ఆతిథ్య హక్కులు మనకు దక్కితే అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటాం'అని ఆమె పేర్కొంది. ఇదిలా ఉంటే ఐవోఏ సీఈవో రఘురామ్ అయ్యర్ స్పందిస్తూ 'కామన్వెల్త్ ఆతిథ్యంపై ఇప్పుడే ఏం చెప్పలేం. 2030 కామన్వెల్త్ కోసం ఎన్ని దేశాలు పోటీపడుతున్నాయో ఇంకా తేలాల్సి ఉంది. కెనడా తప్పుకోవడం ఒక రకంగా భారత్ అవవకాశాలను మెరుగుపర్చింది'అని అన్నాడు.మెడల్ ఈవెంట్స్‌తో:ఆర్థికపరమైన కారణాల వల్ల 2026లో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ నుంచి కొన్ని ఈవెంట్లను తప్పించగా, భారత్ మాత్రం అన్ని మెడల్ ఈవెంట్స్ నిర్వహించేందుకు సిద్ధమని పేర్కొంది. ముఖ్యంగా భారత్‌కు పతక అవకాశాలు మెరుగ్గా ఉన్న షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్‌తో పాటు సంప్రదాయక క్రీడలైన కబడ్డీ, ఖోఖో, యోగాను కూడా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు ఐవోఏ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే పేర్కొన్నాడు. డైరెక్టర్ డారెన్ హాల్ ఆధ్వర్యంలో కామన్వెల్త్ స్పోర్ట్ ప్రతినిధులు ఇటీవలే అహ్మదాబాద్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. ముఖ్యంగా టోర్నీ ఆతిథ్యానికి సరిపోయే విధంగా వసతుల విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులను కామన్వెల్త్ ప్రతినిధులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఓవరాల్‌గా వారి నుంచి మెరుగైన స్పందన వచ్చిందని, కామన్వెల్త్ గేమ్స ఆతిథ్యంపై జనరల్ బాడీలో చర్చించడం మిగిలిందని చౌబే తెలిపాడు. అయితే ఈనెలాఖరులో లేదా సెప్టెంబర్‌లో కామన్వెల్త్ స్పోర్ట్ భారీ బృందం మరోమారు అహ్మదాబాద్‌ను సందర్శించే అవకాశముందని స్పష్టం చేశాడు. ఇదిలా ఉంటే 2026 కామన్వెల్త్ గేమ్స్‌కు వేదికైన గ్లాస్గోలో నవంబర్‌లో ఆఖరి జరుగనుంది. ఇందులో 2030 ఆతిథ్య దేశం అధికారికంగా ఖరారు కానుంది.అయ్యర్ జీతం 13 లక్షలు ఐవోఏ సీఈవో రఘురామ్ అయ్యర్ నెలజీతానికి ఎస్‌జీఎమ్‌లో ఆమోదముద్ర పడింది. తొలుత అయ్యర్ నెలకు రూ.20లక్షలు ప్రతిపాదించినా..చివరికి 13 లక్షలకు ఓకే అయినట్లు తెలిసింది. దీంతో ఇన్ని రోజులుగా అయ్యర్ పదవీపై కొనసాగుతున్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. దీనికి తోడు 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించిన పద్దులకు జనరల్ బాడీ ఆమోదముద్ర వేయగా, 2024-25ఏడాదికిఆడిటర్‌ను నియమించారు.

# నీ గురించి నీకు తెలియడం లేదు

### – ఆకాశ్ దీప్‌నకు గంభీర్ మద్దతు



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో సిరీస్‌లో బంతితో పాటు బ్యాట్‌తోనూ అంచనాలకు మించి రాణించిన టీమ్‌ఇండియా పేసర్ ఆకాశ్ దీప్ భారత హెడ్‌కోచ్ గౌతం గంభీర్ తనకు మద్దతుగా నిలిచాడని అన్నాడు. తనకంటే ఎక్కువ గంభీర్ తనను నమ్మాడని చెప్పాడు. ఓ వార్తా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆకాశ్ మాట్లాడుతూ.. 'నీ సామర్థ్యం గురించి నీకు తెలియడం లేదు. చూడు.. నేను చెబుతున్నా. నువ్వు చేయగలవు. నువ్వు ఎప్పటికీ ఇదే స్ఫూర్తితో ఆడు' అని గంభీర్ తనతో చెప్పినట్టు తెలిపాడు. 'గౌతీ భాయ్ (గంభీర్) నిత్యం మాలో స్ఫూర్తి నింపుతుండేవాడు. అతడు నన్ను నాకంటే ఎక్కువగా నమ్మాడు' అని ఆకాశ్ చెప్పాడు.

# సచిన్ కొడుకు అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం అమ్మాయి ఎవరో తెలుసా





మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. 25 సంవత్సరాల అర్జున్ కు బుధవారం (ఆగస్టు 13) ఎంగేజ్‌మెంట్ అయినట్టు వార్తలు వస్తున్నాయి .ముంబైకు చెందిన బడా వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సాన్యా చందోక్ తో అర్జున్ నిశ్చితార్థం అయినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు మాత్రమే హాజరయ్యారని సమాచారం.రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సాన్యా చందోక్ ఉంగరాలు మార్చుకున్నట్టు సమాచారం. అయితే ఈ వేడుక గురించి టెండూల్కర్ కుటుంబ సభ్యులు మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ముంబైలోని బడా వ్యాపారవేత్త అయిన రవి ఘాయ్ మనుమరాలే ఈ సాన్యా చందోక్. రవి ఘాయ్ కుటుంబం ముంబైలోని హాస్పిటాలిటీ రంగంలో ఉంది. వీరికి ఇంటర్ కాంటినెంటల్ మెరైన్ డ్రైవ్ హోటల్‌తో పాటూ బ్రూక్లిన్ క్రీమరీ ఐస్‌క్రీమ్ వ్యాపారం, ఇంకా పలు ఇతర బిజినెస్‌లు కూడా ఉన్నాయి . ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్ జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఎంతగానో కష్టపడుతున్నాడు. లెఫ్టార్మ్ పేసర్, బ్యాటర్ అయిన అర్జున్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 37 వికెట్లు తీసి, 532 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు తుది జట్టులో చోటు దక్కడం లేదు. ఇప్పటివరకు 24 టీ-20లు ఆడిన అర్జున్ 27 వికెట్లు తీసి 119 పరుగులు చేశాడు.

# లియాండర్ పేస్ తండ్రి మేటి హాకీ ప్లేయర్ వెసీ పేస్ కన్నుమూత



కోల్‌కతా: భారత హాకీ జట్టు మాజీ ఆటగాడు వెసీ పేస్కన్నుమూశారు. 1972లో ముచిచ్ లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో ఆడిన భారత జట్టుకు ఆయన ప్రాతినిధ్యం వహించాడు. ఆ మెగా క్రీడల్లో ఇండియా హాకీ జట్టుకు కాంస్య పతకం దక్కింది. దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ లియాండ్ పేస్ తండ్రి ఈయనే. వెసీ పేస్ వయసు 80 ఏళ్లు. గురువారం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వెసీ పేస్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. కోల్‌కతాలోని సిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు.భారత క్రీడా చరిత్రలో వెసీ పేస్‌కు ప్రత్యేక స్థానం ఉన్నది. భారత హాకీ జట్టులో ఆయన మిడ్‌ఫీల్డర్‌గా ఆడాడు. ఫుట్‌బాల్, క్రికెట్, రగ్బీ లాంటి అనేక క్రీడల్లోనూ వెసీ పేస్‌కు ప్రావీణ్యం ఉన్నది. 1996 నుంచి 2022 వరకు ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నారు. స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్‌గా కూడా ఆయనకు గుర్తింపు ఉన్నది. అనేక క్రీడా సంఘాలకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు. ఆసియా క్రికెట్ మండలి, బీసీసీఐ, డేవిస్ కప్ జట్టుకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు.

# ఐ ఎఫెక్ట్ ఒరాకిల్‌లో ఉద్యోగాల కోత



ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి పలు దిగ్గజ ఐటీ సంస్థలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే.తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తన క్లౌడ్ విభాగంలో ఉన్నత స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని తొలగింపులు చేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఏఐకి పెద్ద పీట వేస్తూ.. 500 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకునేందుకు వీలుగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఎంత మంది ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు.కాగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి క్లౌడ్, డేటా సెంటర్ల దిగ్గజాలు ఏఐ మోడల్స్‌పై ఆధారపడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న నిర్వహణ వ్యవయాలనుచేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నియంత్రించేందుకు వీలుగా ఉద్యోగుల తొలగింపు చేపడుతున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది దాదాపు 15 వేల మందిని తొలగించింది. ఇక అమెజాన్ 2022 నుంచి ఇప్పటి వరకూ 27 వేల మం దికిపైగా ఉద్యోగులను తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందు కుఅమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# మినిమమ్ బ్యాలెన్స్‌పై వెనక్కి తగ్గిన ఐసీఐసీఐ లిమిట్‌ను ఎంతకు తగ్గించిందో తెలుసా



ఐసీఐసీఐ బ్యాంక్ మినిమమ్ బ్యాంక్ పరిమితిపై వెనక్కి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో కొత్తగా తీసిన ఖతాదారులకు సేవింగ్ అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ రూ.50వేల పరిమితిని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నది. ఆగస్టు నుంచి మెట్రోనగరాల్లో తెరిచిన సేవింగ్ అకౌంట్లపై పరిమితిని ఐదు రెట్లు పెంచింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో విడుదల చేసిన నోటీసుల్లో కస్టమర్ల నుంచి వచ్చిన విలువైన అభిప్రాయాల ఆధారంగా అంచనాలు, ప్రాధాన్యానికి అనుగుణంగా నిబంధనలు సవరించినట్లు తెలిపింది.గతంలో సవరిస్తూ జారీ చేసిన ఉత్తర్వును సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. మెట్రోల్లో రూ.15వేలు, పట్టణాల్లో రూ.7500, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 కనీస బ్యాలెన్స్‌గా నిర్ణయించినట్లు తెలిపింది. అంతకు ముందు రూ.5వేలు, రూ,2వేలుగా ఉండేది. మునుపటి పరిమితితో పోలిస్తే కనీస బ్యాలెన్స్ పరిమితిని 50శాతం పెంచింది. కొత్త నిబంధనలు సాలరీ అకౌంట్స్, సీనియర్ సిజిటన్ అకౌంట్స్, పెన్షనర్స్, ప్రైమరీ సేవింగ్ డిపాజిట్ అకౌంట్స్‌కు వర్తించవని పేర్కొంది. అయితే, జులై 31కి ముందు తీసిన ఖాతాలపై కొత్త నిబంధనలు ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది.ఇదిలా ఉండగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌తో సహా చాలా ప్రభుత్వ రంగ బ్యాంకులు కనీస మొత్తంపై జరిమానాను తొలగించడం, తగ్గించిన విషయం తెలిసిందే. మినిమమ్ బ్యాలెన్స్ అనేది ఖాతాల్లో నిర్వహించాల్సిన కనీస మొత్తం. బ్యాలెన్స్ తక్కువగా ఉంటే బ్యాంకులు ఆరు శాతం.. గరిష్టంగా రూ.500 (ఏది తక్కువైతే అది) జరిమానాగా విధించే అవకాశం ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్ నగదు లావాదేవీలకు సంబంధించిన రూల్స్‌ను మార్చింది. కస్టమర్లు నెలకు మూడుసార్లు ఉచితంగా నగదును డిపాజిట్ చేయొచ్చు. మొత్తం రూ.లక్ష వరకు ఉంటుంది. దాని కంటే ఎక్కువ డిపాజిట్లు, లావాదేవీలపై రూ.150 లేదంటే రూ.1000 డిపాజిట్ చేసినందుకు రూ.3.50 (ఏది ఎక్కువైతే అది) వసూలు చేయనున్నది.

# భారీగా మినిమమ్ బ్యాలెన్స్‌ను పెంచేసిన హెచ్‌డీఎఫ్‌సీ



ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆగస్టు ఒకటి నుంచి తెరిచిన ఖాతాలకు ఈ రూల్ వస్తుందని పేర్కొంది. బ్యాంక్ నిర్ణయం నేపథ్యంలో ఆగస్టు ఒకటి తర్వాత సేవింగ్ అకౌంట్ తెరిచిన ఖాతాదారులందరూ తప్పనిసరిగా నెలవారీ మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ.25వేలు నిర్వహించాల్సి ఉంటుంది. ఖాతాలో తక్కువగా ఉంటే.. జరిమానా విధించనున్నది.గతంలో బ్యాంకు కనీస మినిమమ్ బ్యాలెన్స్ పరిమితి రూ.10 వేలుగా ఉండేది. ఈ కొత్త నిబంధనలను అన్ని ప్రధాన మెట్రో నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తున్నది. గతంలో తీసిన ఖాతాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇంతకు ముందు ఐసీఐసీఐ బ్యాంక్ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ.10వేల నుంచి రూ.50వేలకు పెంచిన విషయం తెలిసిందే. అయితే, వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెనక్కి తగ్గింది. పరిమితిని రూ.15వేలకు తగ్గించింది.మరో వైపు తక్షణ చెల్లింపు సర్వీస్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 25వేల కంటే ఎక్కువగా డబ్బులు బదిలీ చేస్తే ఫీజులు వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిబంధన అమలులోకి రానున్నది. ప్రస్తుతం రూ.25వేల నుంచి రూ.లక్షల వరకు పంపితే రూ.2 వసూలు చేస్తుండగా.. రూ.2లక్షల వరకు పంపితే రూ.6.. రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ.10(జీఎస్టీ అదనం)గా వసూలు చేస్తున్నది.

# ఎల్‌ఐసీలో 3 శాతం వాటా విక్రయం

### – రూ.17,000 కోట్ల వరకు సమీకరణ



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో కేంద్రం 2.5-3 శాతం వాటా విక్రయించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా ఎల్‌ఐసీలో తొలి విడతగా మోదీ సర్కారు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫఎస్) ద్వారా ఈ వాటాను విక్రయించాలనుకుంటోంది. ఇందుకు సంబంధించి వచ్చే రెండు వారాల్లోగా రోడ్‌షోలను ప్రారంభించనున్నట్లు తెలిసింది. మోతీలాల్ ఓస్వాల్, ఐడీబీఐ క్యాపిటల్ ఈ ప్రక్రియకు మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరించే అవకాశం ఉంది. రోడ్‌షో అనంతరం విక్రయించనున్న వాటా, ధరలపై ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుందని తెలిసింది. బుధవారం ఎల్‌ఐసీ షేరు 3.5% తగ్గి రూ.884.30 వద్ద ముగిసింది. ఈ లెక్కన కంపెనీలో వాటా విక్రయం ద్వారా ప్రభుత్వం రూ.14,000-17,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఉన్న ఉచిత ఐఎంపీఎస్ చెల్లింపుల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25,000కు కుదించారు. ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.25,000 నుంచి రూ.లక్ష వరకు జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై రూ.2ంజీఎసటీ, రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ.6ంజీఎసటీ, రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ.10ంజీఎసటీ వసూలు చేయనున్నట్టు ఎస్‌బీఐ తెలిపింది. ఇక బ్రాంచిల ద్వారా జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై వసూలు చేసే ఛార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎప్పటిలానే ఈ చెల్లింపులపై కనిష్ఠంగా రూ.2ంజీఎసటీ, గరిష్ఠంగా రూ.20ంజీఎసటీ వసూలు చేస్తారు. అయితే వేతన ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలా ఈ సేవలు ఉచితమని ఎస్‌బీఐ తెలిపింది. కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా ఆగస్టు 15 నుంచి తమ ఐఎంపీఎస్ ఛార్జీలను సవరిస్తున్నాయి.ప్రస్తుతం ఎల్‌ఐసీలో కేంద్ర ప్రభుత్వం 96.5% వాటా కలిగి ఉంది. ఎల్‌ఐసీ తన పబ్లిక్ షేర్‌హోల్డింగ్ వాటాను ప్రస్తుతమున్న 3.5% నుంచి 2027 మార్చి 16 నాటికి 10 శాతానికి పెంచుకోవాలని సెబీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఎల్‌ఐసీలో వాటాల ఉపసంహరణకు సిద్ధమయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ.47,000 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో మూడో వంతు వరకు ఎల్‌ఐసీ వాటా ద్వారానే సమకూరే అవకాశం ఉంది.

# రామ్ చరణ్ తన ఫోన్ నెంబర్‌ని అన్ని సార్లు మార్చాడా ఇక ఉపాసన భర్త నెంబర్‌ని ఎలా సేవ్ చేసుకున్నాడంటే



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అశేష ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ సినిమాతో దేశ వ్యాప్తంగా క్రేజ్ అందిపుచ్చుకున్న రామ్ చరణ్ ఇప్పుడు 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అలాగే కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్, 'మీర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ, జగపతి బాబు తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏ ఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా 2026 మార్చి 27న, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.ఇదిలా ఉండగా, రామ్ చరణ్ భార్య ఉపాసన తన ప్రొఫెషనల్ లైఫ్‌లో కూడా సక్సెస్‌ఫుల్‌గా ముందుకెళ్తోంది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) వైస్ ఛైర్‌పర్సన్‌గా సేవలు అందిస్తున్న ఆమెను ఇటీవలే తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌కు కో ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.. తల్లిగా క్లీంకార ఆలనా పాలనా చూసుకుంటూనే తన ప్రొఫెషనల్ లైఫ్‌తో బిజీగా ఉంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు షేర్ చేసింది.ఈ సందర్భంగా తన భర్త రామ్ చరణ్ గురించి చెప్పిన విషయం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. సెలబ్రిటీలు తరచూ ఫోన్ నంబర్స్ మారుస్తూ ఉండటం సర్వసాధారణం. రామ్ చరణ్ అయితే ఈ విషయంలో సరికొత్త రికార్డే సృష్టించాడని చెప్పాలి. ఉపాసన చెప్పిన ప్రకారం, చరణ్ ఇప్పటివరకు 199 సార్లు తన మొబైల్ నంబర్ మార్చుకున్నాడు. ప్రస్తుతం వాడుతున్నది ఆయన 200వ నెంబర్ అని తెలిపింది. అందుకే, తన ఫోన్‌లో భర్త పేరు "రామ్ చరణ్ 200"గా సేవ్ చేసుకున్నట్లు ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఉపాసన చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా, సెలబ్రిటీలకి ఇన్ని తలనొప్పులు ఉంటాయా అని కొందరు నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు.

# చర్చలు మళ్లీ విఫలం సమ్మె కొనసాగింపు



30శాతం వేతనాలు పెంచాలంటూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న సినీ కార్మికుల సమ్మె ఊహించని మలుపులు తిరుగుతున్నది. తెలుగు సినీ నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని, అందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, కార్మికులు తమ పనిని కొనసాగిస్తూనే డిమాండ్స్ నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని, షూటింగ్స్ నిలిపివేయడం సమంజసం కాదని, ఇరు సంఘాల ప్రతినిధులు ఒకరి ఇబ్బందులను ఒకరు అర్థం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని.. తెలుగు సినీ నిర్మాతలకు, ఫెడరేషన్ ప్రతినిధులకు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జరిగిన సమావేశంలో సూచించిన విషయం తెలిసిందే.రాష్ట్రమంత్రి జోక్యం తర్వాత, ఇరు వర్గాల మధ్య జరిగే చర్చలు ఓ కొలిక్కి రానున్నాయని, పరిస్థితులు చక్కబడి షూటింగులు మొదలవుతాయని అంతా భావించారు. కానీ నిర్మాతలు, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధుల మధ్య బుధవారం జరిగిన చర్చలు మళ్లీ విఫలమయ్యాయి. ఇరు వర్గాల ప్రతిపాదనలు కొలిక్కిరాకపోవడంతో పరిస్థితి మొదటికొచ్చింది. డాన్సర్లు, ఫైటర్లు, సాంకేతిక నిపుణులు.. ఈ మూడు యూనియన్లకు వేతన పర్సంటేజ్ పెంచలేమని నిర్మాతలు ఖరాకండిగా చెప్పేశారు. ఆ ప్రతిపాదనను ఫెడరేషన్ అంగీకరించలేదు. దాంతో సమ్మె ఇంకొన్ని రోజులు కొనసాగక తప్పేలా లేదు. సమ్మె కొనసాగించేందుకు తామూ సిద్ధంగానే ఉన్నామని ఈ సందర్భంగా నిర్మాతలు కూడా తెగేసి చెప్పేశారు. రేపు, ఎల్లుండి కూడా చర్చలు కొనసాగుతాయని నిర్మాత సి.కల్యాణ్ తెలియజేశారు.కండీషన్లు ఒప్పుకుంటే వేతనాలు పెంచేందుకు సిద్ధం సినీకార్మికుల వేతనాల పెంపు వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదని, నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల చర్చలు కొనసాగుతున్నాయని, తమ షరతుల్ని అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగానే ఉన్నారని దిల్‌రాజు తెలిపారు. బుధవారం నిర్మాతలకు, ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులకు జరిగిన చర్చలు విఫలం కావడంతో.. తదనంతరం అగ్ర నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భేటీ అనంతరం అ వివరాలను ఆయన మీడియాకు తెలియజేశారు. 'వేతనాలు పెంచే విషయంలో నిర్మాతలకు కొన్ని షరతులున్నాయి. 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్ ప్రకారం నిర్మాతలు ప్రతిపాదించిన రెండు పని విధానాలను ఫెడరేషన్ ఇంకా అమలు చేయడంలేదు.ముందు వాటిని అమలు చేయాలి. వాటితోపాటు మరో రెండు వర్కింగ్ కండీషన్లు కూడా ఉన్నాయి. వాటిని కూడా అంగీకరించాలి. అదే విషయాన్ని ఛాంబర్ ద్వారా ఫెడరేషన్ దృష్టికి తీసుకెళ్లాం. వాటి విషయంలో ఫెడరేషన్ తుది నిర్ణయాన్ని బట్టి వేతనాలు పెంపు ఉంటుంది. ఫెడరేషన్ దృష్టికి తీసుకెళ్లిన వర్కింగ్ కండీషన్లు ఒప్పుకుంటే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. రోజుకు రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దానికన్నా ఎక్కువ వేతనం తీసుకునేవారికి ఓ పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. ఫెడరేషన్‌లోని యూనియన్లన్నీ ఈ కండీషన్లపై మాట్లాడుకొని ఓ నిర్ణయానికొస్తే.. దీనిని పరిష్కరిస్తాం.' అని తెలిపారు.

# బిగ్ బాస్ హౌజ్‌లోకి వెళ్లాలంటే పెద్ద అగ్ని పరీక్షే అవన్నీ దాటిన తర్వాతే హౌజ్‌లోకి




బుల్లితెర ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్న బిగ్ రియాలిటీ షో బిగ్ బాస్ కార్యక్రమం తెలుగులో సక్సెస్ ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు తొమ్మిదో సీజన్ కోసం సిద్ధమైంది. అయితే ప్రతి సీజన్‌లో కూడా కొత్తదనం చూపించేందుకు ట్రై చేసే బిగ్ బాస్ టీం, ఈ సారి ప్రేక్షకుల్ని మరింత ఎంటర్‌టైన్ చేసేందుకు సరికొత్త కాన్సెప్ట్ ని తీసుకువచ్చింది. అదే "అగ్నిపరీక్ష". ఇప్పటికే 18 వేల మందికిపైగా సామాన్యుల నుండి దరఖాస్తులు వచ్చాయి. వారి నుండి కేవలం 42 మందిని సెలెక్ట్ చేశారు. అయితే%ౌ% అసలు ట్విస్ట్ ఏంటంటే.. ఈ 42 మందిలో చివరికి కేవలం ఐదుగురికే మాత్రమే బిగ్ బాస్ సీజన్ 9 హౌస్‌లోకి ఎంట్రీ లభిస్తుంది.ఈ ఐదుగురు ఎవరనే దాన్ని తేల్చే కీలక బాధ్యత మాత్రం బిగ్ బాస్ హిస్టరీలో మైలురాళ్లుగా నిలిచిన ముగ్గురు టప్ కటెస్టెంట్స్ చేతుల్లో ఉంది .వారే అభిజిత్ , బిందు మాధవి,నవదీప్. గత నాలుగు రోజులుగా అగ్నిపరీక్ష షూటింగ్ జరుగుతుండగా, ఆ సిరీస్‌కు సంబంధించి ఒక చిన్న వీడియో లీక్ కావడం, వెంటనే అధికారిక ప్రోమో రిలీజ్ కావడం ఈ కాన్సెప్ట్ పై ఆసక్తిని రెట్టింపు చేసింది. ప్రోమోలో యాంకర్ శ్రీముఖి ఎంట్రీ ఇచ్చి ఇదే మీ స్పాట్‌లైట్. ఇదే మీ ఎంట్రీ టికెట్. కానీ ఇది అంత తేలిక కాదు," అంటూ వార్నింగ్ ఇస్తుంది.తర్వాత మైండ్ గేమ్స్ కి మాస్టర్ అనబడే అభిజిత్ ఎంట్రీ ఇస్తూ ..నేను మైండ్ గేమ్ ఆడతానని మీకందరికీ తెలుసు. కానీ ఈసారి మైండ్ బ్లాక్ అవ్వడానికి సిద్ధంగా ఉండండి అని చెబుతాడు.ఇక బిగ్ బాస్ ఓటీటీ విన్నర్ బిందు మాధవి తన స్టైల్లో.. మాస్క్ అంటేనే ఫేక్. నా ముందు ఉండేది రెండే ఆప్షన్స్, బ్లాకా?, వైటా? ఈ అగ్నిపరీక్ష అదే తేల్చేద్దాం అంటూ డేరింగ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. చివరగా, సీజన్ 1లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చిన నవదీప్ కూడా ఎంట్రీ ఇస్తూ .. సీరియస్ అయిపోకండి. ఎంటర్టైన్మెంట్ ఉండదని అనుకుంటున్నారా? నేను ఉన్నాను కదా! ఈ అగ్నిపరీక్షలో మీ స్ట్రెస్ ఎలా తగ్గించాలో, వాళ్లదేలా పెంచాలో చూస్తాను అని కాస్త హ్యూమర్ అద్దుతాడు. చివరి షాట్‌లో ఈ ముగ్గురు శ్రీముఖితో కలసి స్క్రీన్ పై కనిపిస్తారు. వీళ్ల వెనుక 42 మంది కొత్త కంటెస్టెంట్స్ కనిపిస్తారు. ఈ 42 మందిలో చివరికి ఎవరు ఐదుగురు ఫైనల్ ఎంట్రీ పొందుతారు? ఈ అగ్నిపరీక్ష ఎలాంటి ఎమోషన్స్, డ్రామా, గేమ్స్ తో నడుస్తుంది? ఈ అన్ని ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే%ౌ% ఆగస్ట్ 22 వరకు వేచి చూడాల్సిందే. జియో సినిమా %ఢ% హాట్‌స్టార్ లో మాత్రమే ఈ అగ్నిపరీక్ష సిరీస్ స్ట్రీమ్ కానుంది.

# 'కూలీ' సినిమాను వీక్షించిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన కూలీ చిత్రం నేడు వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుగా వచ్చిన విషయం తెలిసిందే. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఈ సినిమా ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వీక్షించారు. ఈ చిత్ర నిర్మాత కళానిధి మారన్‌తో దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి సినిమాను వీక్షించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# 'మహావతార్ నరసింహ' సినిమాపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రశంసలు



హిందూ మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో యానిమేటెడ్ చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించిన చిత్రం 'మహావతార్ నరసింహ' కన్నడ టాప్ బ్యానర్ హొంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం రూ.200 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది.'మహావతార్ నరసింహ' సినిమా తెరకెక్కించి భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను కాపాడటానికి చేస్తున్న కృషి అద్భుతం. ఈ సినిమా యువతలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక విషయాలపై ఆసక్తి పెంచేందుకు ఒక మంచి ప్రయత్నం అంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది.హొంబలే ఫిల్మ్స్‌తో కలిసి క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం జూలై 25న విడుదలైంది. హిందూ పురాణాల ఆధారంగా రూపొందించిన ఈ యానిమేటెడ్ చిత్రం విష్ణువు దశావతారాల గురించి ఏడు భాగాలుగా రూపొందించే 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో మొదటిది. ఈ సినిమాకు కుమార్ దర్శకత్వం వహించాడు.

# సు ఫ్రమ్ సో రివ్యూ



ఇటీవల కన్నడలో రిలీజ్ అయి సూపర్ హిట్ అయిన సినిమా 'సు ఫ్రమ్ సో' (సులోచన ఫ్రమ్ సోమేశ్వరం'). అతి తక్కువ బడ్జెట్ తో తీసిన ఈ సినిమా సంచలన విజయం సాధించటంతో ఇప్పుడు ఈ మూవీని అదే పేరుతో తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశారు. మైత్రీ మూవీస్ ద్వారా విడుదలైన ఈ సినిమా 8వ తేదీన ఆడియన్స్ ముందుకు వచ్చింది. సస్పెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీకి తెలుగునాట ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూద్దాం కథ విషయానికి వస్తే%ౌ% కర్ణాటకలోని ఓ చిన్న పల్లెటూరు మర్లూర్. అక్కడ ఏ సమస్య వచ్చినా రవన్న (షానీల్ గౌతమ్, పెద్దరికం వహించి దానిని తీర్చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఆ ఊరిలోని ఓ యువకుడు అశోక్ (జెపీ తుమినాడు, )కి దెయ్యం పట్టిందని ప్రచారం జరుగుతుంది. తమ ఊరికి దగ్గరలో ఉన్న ఊరుకి చెందిన సులోచన అనే ఆవిడ ఆత్మనే అశోక్ ని ఆవహించిందనే తేల్చేస్తాడు రవన్న. దాంతో ఆ ఆత్మను శాంతింపచేసి వదిలించుకోవడానికి ఓ స్వామిజీ (రాజ్ బి శెట్టి )ని తీసుకు వస్తాడు రవన్న. ఆ ఆత్మని వదలగొట్టే క్రమంలో ఆ ఊరి వారు పడే పాట్లే ఈ 'సు ఫ్రమ్ సో' సినిమా.కథగా చూస్తే ఏమంత ఆసక్తి అనిపించదు. కానీ ఈ ఆసక్తి లేని పాయింట్ తో రెండు గంటలా పది నిమిషాల పాటు ప్రేక్షకులను అలరించిన తీరుని మాత్రం మెచ్చుకోకుండా ఉండలేం. అసలు ఆ గ్రామానికి రవన్న పెద్దరికం ఎందుకు!? వయసు వచ్చినా రవన్న బ్రహ్మచారిగానే ఎందుకు మిగిలిపోతాడు. ఆ మారుమూల గ్రామంలోని ఆచార వ్యవహారాలను కొందరు ఎలా తమకు అనుగుణంగా మలచుకుంటున్నారు?ఆ గ్రామానికి రవన్న పెద్దరికం ఎందుకు!? వయసు వచ్చినా రవన్న బ్రహ్మచారిగానే ఎందుకు మిగిలిపోతాడు. అసలు సులోచన ఎవరు? సులోచనకు భాను (సంధ్యా అరాకెరే, మధ్య సంబంధం ఏమిటి? అశోక్ కు నిజంగానే దెయ్యం పట్టిందా? అది ఎలా వదిలింది? వీటన్నింటినీ కలుపుతూ ఆడియన్స్ ను ఎంటర్ టైన్ చేస్తూ దర్శకుడు సినిమాను తీసిన విధానమే ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది.గ్రామీణ ప్రజలలోని అమాయకత్వం, నిజాయితీ, వేడుకల్లో వారి ప్రవర్తన, యువతలో ఉండే ఆకర్షణతో పాటు ఆ వయసులో చేయరాని తప్పు చేస్తే దానిని కప్పిపుచ్చుకోవడానికి ఆ గ్రామానికి రవన్న పెద్దరికం ఎందుకు!? వయసు వచ్చినా రవన్న బ్రహ్మచారిగానే ఎందుకు మిగిలిపోతాడు. దెయ్యం పట్టిందనే నాటకానికి తెరతీయటం, దాని పర్యవసానంతో ప్రథమార్ధం సరదాగా ప్రేక్షకులకు తెలిసినా అమాయకమైన ప్రజలు పడే పాట్లు కడుపుబ్బా నవ్విస్తాయి. నిజానికి ఈ సినిమాలో నటించిన ఏ నటీనటులు మనకు పరిచయం అయిన వారు కాదు. పూర్తిగా కొత్త. అయినా ఆ భావం కలగదు. హీరోగా నటించిన అశోక్ పాత్రధారి జేపీ తుమినాడ్ ఈ సినిమాకు దర్శకుడు. తనతో పాటు రవన్నగా యాక్ట్ చేసిన వ్యక్తితో పాటు డ్రింకర్ గా నటించిన పాత్రధారి ఇలా ప్రతి ఒక్కరూ తమ పాత్రల్లో జీవించేశారు. ఇక ఈ డ్రింకర్ పాత్రధారి ఎంటర్ అయినప్పుడల్లా బ్యాక్ గ్రౌండ్ లో వచ్చే 'బావ వచ్చాడు%ౌ% బావ వచ్చాడు' అనే పాట ఎంటర్ టైన్ చేస్తుంది. ద్వితీయార్ధంలో అక్కడక్కడా కొంచెం ల్యాగ్ అయినట్లు అనిపించినా%ౌ% చివరలో భాను పాత్రకు, రవన్న పాత్రకు మధ్య లింక్ పెట్టి ముగించిన తీరు అందరినీ మెప్పిస్తుంది.మన సొసైటీలో ఒంటరి మహిళలకు ఎదురయ్యే సమస్యలను దెయ్యం లేకుండా దెయ్యం ఉందని భ్రమింపచేస్తూ వినోదభరితంగా చూపించిన విధానాన్ని మెచ్చుకోకుండా ఉండలేం. థియేటర్ కి వచ్చిన ప్రేక్షకుల నుంచి బాగుంది అని తప్ప.. బాగాలేదు అనే మాట వినం. సుమేద్ కె. స్వరాలు, సందీప్ తులసి దాస్ బ్యాంక్ గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాను ఎలివేట్ చేసింది. తెలుగులో సినిమాకు ఎలాంటి ప్రచారం లేకుండా విడుదల చేయటం%ౌ% తెలిసిన ఫేస్ ఏదీ లేకపోవడం ఒక్కటే ఈ సినిమాకు ఉన్న పెద్ద మైనస్. అయితే మౌత్ టాక్ ఊపందుకుంటే మాత్రం తెలుగులో కూడా మంచి వసూళ్ళను సాధించే అవకాశం లేకపోలేదు.ట్యాగ్ లైన్: దెయ్యం లేని దెయ్యం సినిమారేటింగ్: 3/5

# మహేశ్ బాబు మరదలి కారుని ఢీకొట్టిన బస్సు.. నటి ఆగ్రహం





సూపర్ స్టార్ మహేశ్ బాబు మరదలు, బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ కారుని ఒక బస్సు ఢీకొట్టింది. దీంతో ఈ సంఘటనపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ బస్సు రవాణా సంస్థపై తీవ్ర విమర్శలు గుప్పించింది.శిల్పా శిరోద్కర్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఈ సంఘటనపై పోస్ట్ చేస్తూ.. ఈ రోజు నా కారును సిటీ ఫ్లో అనే కంపెనీకి చెందిన బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనకి సంబంధించి సంస్థకు చెందిన యోగేష్ కదమ్, విలాస్ మంకోటే అనే ప్రతినిధులను సంప్రదించగా.. అది తమ కంపెనీ బాధ్యత కాదని, డ్రైవర్‌దే పూర్తి బాధ్యత అని వెల్లడించారు. వీళ్లు తమ కంపెనీ ఉద్యోగుల పట్ల ఎంత కఠినంగా ఉన్నారు. ఒక డ్రైవర్ నెలకు ఎంత సంపాదిస్తాడు? అతడు ఈ డ్యామేజ్‌ని ఎలా కడతాడు అంటూ శిల్పా శిరోద్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడి దయ వల్ల నా సిబ్బందికి ఏం కాలేదు. ఈ ఘటనపై కంప్లయింట్ తీసుకోవడానికి సహకరించిన ముంబై పోలీసులకు ధన్యవాదాలు. కానీ కంపెనీ మాత్రం ఎలాంటి బాధ్యతను తీసుకోవడానికి నిరాకరిస్తోంది అంటూ శిల్పా రాసుకొచ్చింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617566